

వాహన భద్రతకు "డాడీస్ రోడ్ "

2

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం । 2 । నవంబరు । 2025 పేజీలు 3




# పకడ్బందీగా పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్

2



## పకడ్బందీగా పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 1. (ప్రజాజ్యోతి)
శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు (డిఇఓఎస్), ఎన్నికల రిజిస్టరింగ్ అధికారులు (ఈఆర్ఓఎస్) పాల్గొన్నారు. గత శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇప్పటి వరకు జిల్లాల వారీగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాల పురోగతిపై సమీక్ష చేపట్టారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, సంబంధిత విభాగాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.సమీక్షా సమావేశంలో మ్యాపింగ్ కార్యక్రమాన్ని బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు పోలింగ్ కేంద్రకవారిగా పకడ్బందీగా నిర్వహించాలని క్యాటగిరి వారిగా ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని అన్నారు.




## సన్మానం



నిజామాబాద్ రూరల్: నవంబర్, 1 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా శుక్రవారం బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన సుదర్శన్ రెడ్డిని హైదరాబాదులోని తన నివాసానికి వెళ్లి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతిరెడ్డి. ఎమ్మెల్యే వెంటా తాహెర్ బిన్ హందన్, జిల్లా డిసిసి అధ్యక్షులు, రాష్ట్ర కోపరేటివ్ కార్పొరేషన్ మానాల మోహన్ రెడ్డి ఉన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులకు అవగాహన

నాగిరెడ్డిపేట్,నవంబర్ 1(ప్రజాజ్యోతి):
ఇందిరమ్మ ఇంటి నిర్మాణంపై లబ్ధిదారులకు ఎంపీడీఓ లలితా కుమారి అవగాహన కల్పించారు.శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని జలాల్ పూర్,అచ్చాయిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సలహాలు,సూచనలు చేశారు. .ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇంటి నిర్మాణం పనులు మొదలుపెట్టాలని సూచించారు. నిర్దేశిత కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేయాలని.. ఇందిరమ్మ గృహాలను నిర్మించుకుంటున్న లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు..ఆమె వెంట ఎంపీవో ప్రభాకర్ చారీ,పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

## ధాన్యంను దొంగిలించిన గుర్తుతెలియని వ్యక్తులు

నాగిరెడ్డిపేట్,నవంబర్1(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని రాఘవ పల్లి గ్రామంలో ధాన్యం బస్తాలు దొంగతనంకు గురైనట్లు ఎస్ హేచ్ వో మనోహర్ తెలిపారు.ఎస్ హేచ్ వో మనోహర్ వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చింతల పల్లి రాజు తాను పండించిన ధాన్యంను గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై గల పెట్రోల్ బంకు వద్ద ఆరబెట్టి సంచులలో నింపి ఉండగా,అందులోనుంచి సుమారు 6వేల విలువ గల మూడు క్వింటాళ్ల ధాన్యంను ద్విచక్ర వాహనం పై వచ్చి గుర్తుతెలియని వ్యక్తులు దొంగింనించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ హేచ్ వో మనోహర్ తెలిపారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి

నాగిరెడ్డిపేట్,నవంబర్1(ప్రజాజ్యోతి):
విద్యుదాఘాతానికి గురై ఆవు మృతిచెందిన సంఘటన మండలంలోని మెట్లకుంట తండా గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.బాధితుడు రాంజీ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొర్ర రాంజీ రోజు మాదిరిగానే వ్యవసాయ పొలం వద్ద ఆవులను మేపుతున్నాడు.ఈక్రమంలో ఆవు పొలంలో నీరుతాగడానికి వెళ్లగా విద్యుత్ షాక్ తగిలి చనిపోయిందని,విద్యుత్ స్థంభం పట్టి విరిగి స్థంభం



పై నుంచి పడడంతో విద్యుత్ సరఫరా అయి విద్యుత్ షాక్ తగిలి ఆవు అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు.ఆవు విలువ రూ.50 వేలు ఉంటుందని, ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని బాధితుడు కొర్ర రాంజీ కోరారు.

## వాహన భద్రతకు “డాడీస్ రోడ్ ”

గాంధారి, నవంబర్ 1 (ప్రజాజ్యోతి)
వాహనదారులు, ప్రయాణికుల భద్రతను కాపాడే లక్ష్యంతో రూపొందించిన వినూత్న మొబైల్ అప్లికేషన్ “డాడీస్ రోడ్ ” మార్కెట్లోకి వచ్చింది. ఈ యాప్ ద్వారా వాహన యజమానులు కేవలం రూ.599 చెల్లించి జీవితకాలం ఉపయోగించుకునే ఎనిమిది ప్రధాన ఫీచర్లను పొందవచ్చని ఎస్.ఐ ఆంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౹ “వాహన భద్రత, ప్రజల సౌకర్యం కోసం ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ప్రమాదాల సమయంలో, వాహన యజమాని అత్యవసర కాంటాక్ట్లకు తక్షణ అలర్ట్లు పంపడం, రక్తదానం కోసం సమీప బ్లడ్ బ్యాంక్ సమాచారాన్ని అందించడం ఈ యాప్ ప్రత్యేకత” అని అన్నారు.అతను వివరించిన ప్రకారం, డాడీస్ రోడ్ యాప్లోని ఎనిమిది కీలక ఫీచర్లు ఇలా ఉన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర కాంటాక్ట్లకు అలర్ట్లు.సమీప రక్తదాతల సమాచారం, సహాయం సమన్వయం.యజమాని నంబర్ గోప్యంగా ఉంచుతూ వాహనం క్యూఆర్ స్కాన్ ద్వారా సంప్రదించే సదుపాయం.ఇతరులు గోప్యంగా యజమానికి తెలియజేయగలరు.ఇన్సూరెన్స్, లైసెన్స్ వంటి పత్రాలను సురక్షితంగా నిల్వ చేసుకునే అవకాశం.ఇన్సూరెన్స్, పి యు సి గడువు తేదీలకు ముందస్తు గుర్తింపులు.వాహనాన్ని తరలిస్తే యజమానికి వెంటనే సమాచారం.చోరీ, అగ్ని ప్రమాదం వంటి ప్రమాదాలకు తక్షణ నోటిఫికేషన్లు.ఈ యాప్ ద్వారా వాహనం లాక్ చేయకపోయినా లేదా తాళం వేయడం మర్చిపోయినా, ఇతరులు యజమానికి తెలియజేయవచ్చు. అదేవిధంగా, అత్యవసర పరిస్థితుల్లో 24/7 కస్టమర్ సపోర్ట్ కూడా అందుబాటులో ఉంటుంది,” అని ఆంజనేయులు తెలిపారు.మార్కెట్ నిపుణులు మాట్లాడుతూ ౹ “డాడీస్ రోడ్ యాప్ వాహన భద్రతలో కొత్త మైలురాయిగా నిలుస్తుంది. గోప్యతతో పాటు సాంకేతిక ఆధునికతను సమతుల్యం చేస్తోంది” అని అభిప్రాయపడ్డారు.వాహనదారులు ఈ యాప్ను ప్లే స్టోర్ లేదా అధికారిక వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని ఎస్.ఐ ఆంజనేయులు సూచించారు.



## 2 నెలలైనా మరమ్మతు లేవి

### ప్రయాణికులకు ఇబ్బందులు
### పట్టించుకోని పాలకులు

ఇందల వాయి నవంబర్ 01 (ఆంధ్ర జ్యోతి):
ఇటీవల కురిసిన బారి వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను రెండు నెలలు గడిచిన మరమ్మత్తులు చేయకపోవడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో ఆ రోడ్డు వెంబడి వెళ్లాలంటేనే ప్రయాణికులు జంకుతున్నారు. మండలం లోని ఇందల వాయి నుండి ధర్పల్లి పోయే రోడ్డు పాటి తండ సమీపం లో ఆగస్ట్ 28 న కురిసిన బారీ వర్షాలకు తారు రోడ్డు పూర్తిగా దెబ్బతింది. వరద ఉధృతికి రోడ్డు తెగిపోయి , ఓ వైపు పూర్తిగా కోతకు గురైంది. దీంతో ఇందల వాయి నుండి ధర్పల్లి పోయే వాహనాలను గతం లో దారి మళ్ళించారు. దీంతో ఎస్ఐ సందీప్ ఆధ్వర్యం లో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా కోతకు గురైన ప్రదేశం లో తాత్కాలికంగా మట్టిని పోసి మరమ్మత్తులు చేపట్టి వాహనాలు పోయే విధంగా ఏర్పాటు చేశారు .కానీ రెండు నెలలు గడుస్తున్న అటు వైపు కాంట్రాక్టర్ గాని, అదికార యంత్రాంగం కానీ కన్నెత్తి చూడడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. డబుల్ వే ఉండడం ఒకేసారి రెండు వైపుల నుండి వాహనాలు రావడం తో ఇబ్బందులు పడుతున్నామని ఏమాత్రం అజాగ్రత్తగా వాహనాన్ని నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఆర్ %ు% బి అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యకు పరిష్కారం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు

## బ్యాంకు సేవలను తెలుసుకున్న ప్రతిభ హై స్కూల్ విద్యార్థులు

నిజామాబాద్ రూరల్: నవంబర్, 1 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల బ్యాంక్ ఆఫ్ బరోడానుప్రతిభ ప్రతిభ హై స్కూల్, 8, 9వ తరగతి విద్యార్థులు సందర్శించి, బ్యాంకు అందిస్తున్నటువంటి సేవలను తెలుసుకున్నారు. బ్యాంకు మేనేజర్ సందీప్ విద్యార్థులతో మాట్లాడుతూ.. బ్యాంకు సేవలు బిల్ పేమెంట్స్, లోన్స్ , డిపాజిట్స్, లాకర్ ఫెసిలిటీ, కరెన్సీ కన్వర్షన్, ఏటీఎం , పాలన విభాగం గురించి ఏ విధంగా చేయాలో విద్యార్థులకు వివరించారు. అనంతరం అసిస్టెంట్ మేనేజర్ వెంకట్ మాట్లాడుతూ.. విద్యార్థులకి సైబర్ మోసాల గురించి, అలాగే విద్యార్థుల ఉన్నత చదువులకి లోన్స్ గురించి వివరించారు.విద్యార్థులు లైవ్ లో జరిగిన బ్యాంకు సేవలు , నగదు జమ, ఉపసంహరణ, చెక్ ఉపయోగం, గోల్డ్ లోన్స్ గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ హై స్కూల్ కరెస్పాండంట్ సుంకం హరీశ్, ప్రిన్సిపాల్ అశోక్, ఇంచార్జ్ స్వీకృతి, టీచర్ అఖిల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో ప్రచారం చేస్తున్న రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



నిజామాబాద్ రూరల్: నవంబర్, 1 (ప్రజా జ్యోతి)
జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్న రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులుహైదరాబాద్ జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో నిజామాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ రెట్లపల్లి భూపతిరెడ్డి ఆదేశానుసారంతో 364 బూతుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న భూత్ ఇన్చార్జి సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారాం రవి, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి గొల్ల ఎర్రన్న, చిన్న వాల్గోట్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్ లో ప్రచారం చేస్తున్నారు.

# కామ్రేడ్ 'దివ్య గౌతమ్'ని గెలిపించాలి



**జె.జె.సి.పి. బాబూరావు**

**రీసెర్చ్ స్కాలర్**

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 1. (ప్రజాజ్యోతి)
ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎ.ఐ.ఎస్.ఎ) మాజీ నాయకురాలు, భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్ - లెనినిస్ట్ ) లిబరేషన్ నాయకురాలు కామ్రేడ్ దివ్య గౌతమ్ బిహార్ అసెంబ్లీ ఎన్నికల బరిలో బరిలో నిలవడం విశిష్ట ప్రాధాన్యం సంతరించుకుంది. భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్ - లెనినిస్ట్ ) లిబరేషన్ ప్రకటించిన 20 మంది సభ్యుల జాబితాలో ఆమె ఏకైక మహిళా అభ్యర్థి కావడం గమనార్హం. బిహార్ రాష్ట్రం పాట్నాలో 2008 నుండి ఉనికిలోకి వచ్చిన అతి పెద్ద అసెంబ్లీ నియోజకవర్గం అయిన దిఘా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమె భారతీయ జనతా పార్టీకి చెందిన సిట్టింగ్ ఎం.ఎల్.ఎ సంజీవ్ చౌరాసియాతో ప్రధాన ప్రత్యర్థిగా బరిలో తలపడుతునున్నారు. దివ్య గౌతమ్ విద్యార్థి రాజకీయాల నుండి ప్రధాన రాజకీయాలలోకి ప్రవేశించమే కాకుండా నేడు ఎం.ఎల్.ఎ గాను బరిలో నిలిచి దిఘా అసెంబ్లీ నియోజకవర్గంలోని యువ ఓటర్లను ముఖ్యంగా మహిళలను అత్యధికంగా ఆకర్షిస్తున్నారు.

## దివ్య గౌతమ్ చిన్ననాటి నుండి..!

ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాల్లో తలమునకలు అయ్యారు. నేడు ఆమె వామపక్ష ఉద్యమాలలో చురుకుగా ఉద్యమిస్తున్నారు. దివ్య గౌతమ్ పాట్నా విశ్వవిద్యాలయంతో అనుబంధంగా ఉన్న పాట్నా కళాశాల నుండి జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీతో పాటు అదే జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీని పూర్తిచేసి అదే సంస్థలో గెస్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా మూడున్నర ఏళ్లుగా పనిచేశారు.దివ్య గౌతమ్ తన మాస్ కమ్యూనికేషన్ అధ్యయనాల సమయంలో 'తన విభాగంలో మెరుగైన కెమెరాలు, స్టూడియోలు మరియు సరైన లైబ్రరీ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలి' అని డిమాండ్ చేసి విద్యార్థులను ఉద్యమింపజేశారు. టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ నుండి మహిళా అధ్యయనాలలో కూడా ఆమె మాస్టర్స్ డిగ్రీని కలిగి ఉన్నారు. ఆమె ప్రస్తుతం బిట్స్ పిలానీలో జెండర్ అండ్ కమ్యూనికేషన్‌లో పిహెచ్.డి చేస్తున్నారు. జెండర్ మరియు కమ్యూనికేషన్, సబాల్టర్న్ అధ్యయనాలు, సినిమా సంబంధిత రంగస్థలం, డాక్యుమెంటరీ తయారీ మరియు జానపద మరియు సంస్కృతి పరిశోధన అధ్యయనాల పట్ల ఆమె ప్రత్యేక ఆసక్తులు కలిగి ఆ దిశగా ముందును సాగుతున్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ..!

మార్క్సిస్ట్ - లెనినిస్ట్ లిబరేషన్ విద్యార్థి విభాగం అయిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎ.ఐ.ఎస్.ఎ) తో భాగంగా దివ్య గౌతమ్ 2011 నుండి అనేక ఉద్యమాలు చేశారు. విద్యార్థి ఉద్యమాలతో పాటుగా మహిళా సమస్యలపై కూడా ఆమె తీవ్రంగా ఉద్యమించారు. పాట్నా విశ్వవిద్యాలయంలో 2012 లో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎ.ఐ.ఎస్.ఎ) తరపున దివ్య గౌతమ్ పోటీ చేశారు. కాని ఆమె తన సమీప ప్రత్యర్థి అయిన ఎ.బి.వి.పి అభ్యర్థి ఆశిష్ సిన్హా చేతిలో స్వల్ప తేడాతో ఓడిపోయారు. 'డబ్బు, అధికారం మరియు ప్రతికూల సమీకరణ మొదలైనవి ఎన్నిక ఫలితాన్ని వంచించినాయి' అని ఆమె పేర్కొనడాన్ని గమనించవచ్చు. ఆ తదానంతరం ఆమె భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్ - లెనినిస్ట్ ) లిబరేషన్ లో చేరారు. దివ్య గౌతమ్ బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ప్రభుత్వ ఆహార మరియు వినియోగదారుల రక్షణ విభాగంలో సరఫరా ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికైననూ ఆమె సామాజిక సేవ లక్ష్యంగా తన రాజకీయ ప్రయాణంపై దృష్టి పెట్టడం మూలంగా ఆ ఉద్యోగంలో చేరడానికి నిరాకరించారు. 'నేను ఉద్యోగం చేస్తూ ఈ రాజకీయ ప్రపంచాన్ని విడిచిపెట్టడం అంటే నేను ప్రజా సమస్యలపై స్పందించకపోవడమే అవుతుంది. అందువలన స్పందించాల్సిన సమయంలో స్పందించలేదు అనే విచారం నాలో ఉండకూడదు' అని ఆమె పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. నేడు ఆమె కమ్యూనిస్టు రాజకీయాలలో నిత్యనూతనంగా ఉద్యమిస్తూనే ఉన్నారు.



## దివ్య గౌతమ్ భారత కమ్యూనిస్టు పార్టీ...!

మార్క్సిస్ట్ - లెనినిస్ట్ లిబరేషన్ పార్టీలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పదులపరచుకున్నారు. బి.జె.పి సిట్టింగ్ ఎం.ఎల్.ఎ సంజీవ్ చౌరాసియా ఈ దిఘా అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఏనాడు పట్టించుకోలేదు, పెద్దగా ఒరగబెట్టింది ఏమి లేదు' అని ఆమె బి.జె.పి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తనదైన శైలిలో విమర్శలు చేయడాన్ని సునిశితంగా గమనించచ్చు. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉండడాన్ని ఆమె తీవ్రంగా నిరశిస్తున్నారు. 'మేము ప్రజా సమస్యలపై పోరాడుతూనే ప్రజలకు మరింతగా చేరువ అవుతూనే ఉన్నాం. మాపై ప్రజలకు విశ్వాసం ఉంది' అని ఆమె పేర్కొనడాన్ని బట్టి ఆమె తప్పకుండా విజయం సాధించనున్నారు అని చెప్పవచ్చు. అంతిమంగా భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్ - లెనినిస్ట్ ) లిబరేషన్ ద్వారా శ్రామిక జనావళి గొంతుకగా అహర్నిశలు ఉద్యమిస్తున్న దివ్య గౌతమ్ శాసన సభ్యురాలుగా విజయం సాధించాలి.

## విద్యావేత్త, యువ విప్లవ కమ్యూనిస్టు..!

నాయకురాలు దివ్య గౌతమ్ 'ప్రముఖ బాలీవుడ్ సినీ నటుడు దివంగత సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌కు బంధువు కావడం గమనార్హం. 'సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాకు బంధువు అయినందుకు నేను కృతజ్ఞురాలిని. నేను చిన్నప్పటి నుండి రంగస్థల నటిగా ఉన్నాను. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌తో నాకున్న అనుబంధం నా ప్రదర్శన కళలలోనూ మరియు నేను రాజకీయాల్లోకి ప్రవేశించడానికి ప్రత్యేకమైన నేపథ్యాన్ని మాత్రమే సమకూర్చాయి. ఇతర రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నట్లుగా నేను విద్యార్థి సంఘం ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు గాని, అలాగే నా రాజకీయాల్లో గాని సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ పేరుని ఏనాడు ఏవిధంగాను ఉపయోగించలేదు. ముఖ్యంగా చెప్పాలంటే ఆయన బంధుప్రీతి వల్ల నేను ప్రసిద్ధి చెందలేదు. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేవలం కష్టపడి పనిచేయడం వలన ప్రసిద్ధి చెందాడు. నేను కూడా ఆయనలాగే స్వంతంగా కష్టపడి ఉద్యమిస్తున్నాను' అని దివ్య గౌతమ్ పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు.